విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ధాన్యం కొనుగోలుకు కంట్రోల్‌రూమ్‌లు : జేసీ

విశాలాంధ్ర-మచిలీపట్నం: ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 316 ఆర్‌బికెలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని జాయింట్ కలెక్టర్ డా.మహేష్‌కుమార్ రావిరాల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో నాణ్యతా ప్రమాణాలు కొలిచే పరికరాలు, అవసరమైన సాంకేతిక సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామసభల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ నియమావళి రైతుకు వివరించి అవగాహన కల్పించటానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ధాన్యం కనీస మద్ధతు ధరలు గ్రేడ్-ఎ రకం క్వింటాలు రూ.2060 కాగా కామన్ రకం క్వింటాలు రూ.2040గా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ధాన్యం పండించిన ప్రతి రైతుకు కనీస మద్దతు ధర పొందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జెసి తెలిపారు. ధాన్యం కొనుగోలులో రైతుల సమస్యలు పరిష్కారానికి ఈనెల 11వ తేదీ నుంచి ప్రతి మండలంలో కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కంట్రోల్‌రూమ్ నెంబర్లకు శుక్రవారం ఉదయం 9.30గంటల నుండి 10గంటల వరకు రైతులు ఫోన్ చేసి ధాన్యం కొనుగోలులో తమ సమస్యలపై ఫిర్యాదు చేయటానికి డయల్ యువర్ తహశీల్దార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

యోగివేమన విగ్రహం తొలగింపు దురదృష్టకరం

విశాలాంధ్ర-అవనిగడ్డ : వేమన విగ్రహం తొలగింపు తెలుగు జాతిని అవమానించడమూ అని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. కడప యూనివర్శిటీలో యోగి వేమన విగ్రహం తలగించిన వైరంపై మాజీ ఉపసభాపతి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం ఆయన తన కార్యాలయంలో స్థానిక విలేకర్లతో మాట్లాడటం వేమన విగ్రహాన్ని తొలగించడం యావత్ తెలుగు జాతి దిగ్భ్రాంతి చేందే ఘటన అన్నారు. ప్రభుత్వ చర్యలను తెలుగువారంతా ముక్త కంఠంతో ఖండించాలని తెలుగు జాతికి తీరని అపచారం చేశారని ప్రభుత్వ పనితీరు ఈ చర్యతో తేటతెల్లం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. వేమన వంటి మహానీయులు సైతం ఈ దుస్థితి ఏర్పడుతుందని ఏన్నడూ ఊహించలేదని కొత్త విగ్రహాలను పేట్టపోగా ఉన్న విగ్రహాలను తొలగించడం భాదాకరం అని ప్రభుత్వం వెంటనే వేమన విగ్రహాన్ని యూనివర్శిటీలో పునఃప్రతిష్ఠించాలని మండలి డిమాండ్ చేశారు.

మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : భారత రత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 134వ జయంతి వేడుకలలో భాగంగా గురువారం స్థానిక రాజుపేట షాదీఖానాలో కృష్ణాజిల్లా ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా చింతలపూడి కిషోర్‌కుమార్ జిల్లా, సెషన్స్ జడ్జి (రిటైర్డ్), డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ కమిషన్ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ కృష్ణా జిల్లా ముస్లిం ఐక్యవేదిక ఇటువంటి మెగా వైద్య శిబిరాలను రానున్న రోజుల్లో మరిన్నీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ ఫులి, జిల్లా అధ్యక్షులు షేక్ మౌలాలి, ఎండి మస్తాన్, ఎస్ ఎం కాసిం,డాక్టర్లు నందిపాటి పద్మారెడ్డి, శ్రీలక్ష్మీ, షమ సుల్తాన, కె. వంశీ కృష్ణ, ఎన్. శిరీష్, పి. శరత్ చంద్ర, కె.పవన్ కుమార్, కె.రంగనాథ్ కృష్ణాజిల్లా ముస్లిం ఐక్యవేదిక బందరు నియోజకవర్గ పట్టణ కమిటి అధ్యక్షులు షేక్ అజీమ్ పాల్గొన్నారు.

స్థలంపై గద్దల కన్ను

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : స్థానిక ఇనగుదురుపేటలోని తనస్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు రౌడీషీటర్లు ప్రయత్నిస్తున్నారని మహ్మద్ అలీఖాన్ గురువారం మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తాతల ముత్తాతల వారసత్వానికి సంబంధించిన మా కుటుంబానికి చెందిన ఖాళీ స్థలాన్ని కొందరు ఆక్రమించుకుని మా కుటుంబాన్ని వీధిపాలు చేయాలని చూస్తున్నారని ఆలీఖాన్ కన్నీటి పర్యంతమయ్యారు. తనకుటుంబంలో ఆరుగురు సంతానంలో దివ్యాంగులైన ఇద్దరు కుమార్తెలు ఉన్నారని, ఈ విషయంపై ఉన్నతాధికారులకు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశానని, తనకు తన కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన విన్నవించారు. బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా భాయ్ మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరిగే వరకూ పార్టీ తరపున అండగా ఉంటామన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు బాధితునికి వెంటనే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కొడాలి ఎదుట సమస్యలు ఎరవుపెట్టిన మహిళలు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక 7వ వార్డులో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వం రావు (నాని) అధికార యంత్రాంగంతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు తాగునీరు, పెన్షన్లు, టిడ్కో గృహలు, శానిటేషన్ తదితర సమస్యలను కొడాలి నాని దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం రూ.14లక్షలతో నిర్మించే సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండలి హనుమంతరావు, పాలేటి చంటి, పలు శాఖల ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

రేపే పంచాయతీరాజ్ మినిస్టీరియల్ సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ మొవ్వ యూనిట్ ఎన్నికలు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి వి శ్రీనివాసరావు గురువారం తెలిపారు. ఆరోజు ఉదయం గం.10 నుంచి10.30 వరకు నామినేషన్ పత్రాలు అందజేస్తామన్నారు. నామినేషన్ల స్వీకరణ గం.10.30 నుంచిగం.11 వరకు తీసుకుంటామన్నారు. పరిశీలన గం.11 నుంచి గం.12 వరకు, చెల్లుబాటైన పత్రముల ప్రకటన మధ్యాహ్నంగం.12 లకు, ఉపసంహరణ ఎం. 12 నుంచి గం12.30 వరకు కొనసాగుతుందన్నారు.. ఎన్నికల ప్రక్రియ మధ్యాహ్నం గం2 నుంచి గం.3 ల వరకు జరుగుతుందన్నారు. హెూటల్ లెక్కింపు, విజేతల వివరాల ప్రకటనగం.3.15 లకు చేస్తామని పేర్కొన్నారు. మూడు సంవత్సరాలు కాలం పాటు కొనసాగే ఈ కమిటీ మొవ్వ ఘంటసాల చల్లపల్లి మండలాల పరిధిలోని పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగులు సభ్యులని తెలిపారు.

'శనివారం హౌసింగ్ డేగా..'

రెండు లేఅవుట్‌లు సందర్శించాలి : కలెక్టర్ రంజిత్‌బాషా

విశాలాంధ్ర-మచిలీపట్నం: జిల్లాలో గృహ నిర్మాణం వేగవంతం చేయాలని, ప్రతి శనివారం హౌసింగ్ డేగా పాటించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులకు సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ సేవలకు సంబంధించి పెండింగ్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ అమరావతి సచివాలయం నుండి గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్పందన అర్జీలు, సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలు, గృహనిర్మాణం, రీసర్వే, ఎనీమియా, ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టరేట్ నుండి విసిలో కలెక్టర్ పాల్గొని జిల్లాలో స్పందన అర్జీల పరిష్కారం, గృహనిర్మాణ ప్రగతి తదితర అంశాల పురోగతిపై సిఎస్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ రంజిత్‌బాషా అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న లేఅవుట్లు, పేదలందరికి గృహాలు పథకం కింద జిల్లాలో గృహనిర్మాణం వేగవంతం చేయటానికి ప్రతి శనివారం హౌసింగ్ డేగా పాటించాలని ప్రభుత్వం ఆదేశించింద న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మండల ప్రత్యేకాధికారి, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమీషనర్ల నేతృత్వంలో తహశీల్దారు, ఎంపిడిఓలు, హౌసింగ్, ఆర్‌డబ్ల్యుఎస్, పిఆర్, విద్యుత్ శాఖల ఏఈలు, మెప్మా, డ్వామా, మండల అధికారులతో కూడిన బృందాలు ప్రతి శనివారం కనీసం రెండు లేఅవుట్లను సందర్శించి గృహనిర్మాణం పురోగతి, సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిల్లాలో గృహనిర్మాణ ప్రగతిపై కలెక్టర్ సిఎస్‌కు వివరించారు. జిల్లాలో 94256 గృహాలు మంజూరు చేయగా 54288 గృహాలు బేస్‌మెంట్ లెవెల్ కంటే తక్కువగాను, 8324 గృహాలు బేస్‌మెంట్ లెవెల్‌లోను, 2276 రూఫ్ లెవెల్, 3622 స్లాబ్ పూర్తి, 6316 ఇళ్ళ నిర్మాణం పూర్తి అయిందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం క్రింద జిల్లాలో 508 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రజాసమస్యలపై గుర్తించిన 429 పనులు అప్‌లోడ్ చేయగా వీటిలో 403 పనులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వీటిలో 252 పనులు గ్రౌండింగ్ అయ్యాయని చెప్పారు. జగనన్న తోడు ఫేజ్ 5 క్రింద జిల్లాలో 13710 లక్ష్యానికిగాను, 8470 మందికి బ్యాంకుల ద్వారా రుణాలు అందించినట్లు తెలిపారు. జిల్లాలో ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం పటిష్టవంతంగా అమలు చేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.మహేష్‌కుమార్ రావిరాల, సిపివో శ్రీలత, జడ్పీ సీఈవో జి.శ్రీనివాసరావు, హౌసింగ్ పిడి శ్రీధర్, డిఎల్‌డివో సుబ్బారావు, డిఆర్‌డిఎ పిడి పి.ఎస్.ఆర్.ప్రసాద్; పంచాయతీరాజ్ ఎస్‌ఈ వీరాస్వామి, డిపివో నాగేశ్వరనాయక్, మున్సిపల్ కమీషనర్ చంద్రయ్య, సర్వే ఎడి గోపాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

'విమానాశ్రయ' బాధితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు చేయాలి

సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం విమానాశ్రయ విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు డిమాండ్ చేశారు. దావాజిగూడెంలో విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితుల చేస్తున్న నిరసనకు మూడో రోజు గురువారం సీపీఐ, జనసేన పార్టీల నేతలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పెద్దు వాసుదేవరావు మాట్లాడుతూ విమానాశ్రయ విస్తరణ 2016లో నోటిఫికేషన్ వచ్చిందని అప్పుడు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి అమలుచేస్తామని అన్నారని నేటికీ ప్యాకేజీ అమలు చేయకపోవడం దారుణం అన్నారు. ఇల్లు కోల్పోయిన వారికి అద్దె చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం గత సంవత్సరం నుండి చెల్లించటం లేదని, వెంటనే అద్దే చెల్లించాలన్నారు. అందరూ పేద కుటుంబాలకు చెందినవారేనని, ప్రభుత్వ వెంటనే బాధితుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో బాధితులకు సీపీఐ అండగా ఉంటుందన్నారు. సీనియర్ కామ్రేడ్ పెద్దు వెంకటరత్నం మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన సీపీఐ అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వాలు పేదలకు కూడు, బట్ట, ఇల్లు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాల బాధ్యత అన్నారు. 160 కుటుంబాలు రోడ్డున పడుతున్న ప్రభుత్వాలు చోధ్యం చూస్తున్నాయని విమర్శించారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బండారు లక్ష్మయ్య, కె విజయరావు, పడమట నరేష్, తాటి కృష్ణ, బడుగు మరియదాసు, జనసేన నాయకులు జిల్లా కార్యదర్శి బండిరెడ్డి రవి, పాదిలి దుర్గారావు, పచ్చిపాల లక్ష్మణరావు, గుంటుపల్లి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

అమెరికా దేశ రాజకీయాల్లో తెలుగుజాతి గౌరవాన్ని పెంపొందించాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : మేరీ ల్యాండ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా అరుణామిల్లర్ గేలుపొందడం అభినందనీయం అని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మేరీల్యాండ్ హౌస్ ఆఫ్ డెలిగేట్ (శాసనసభ్యులుగా) గేలుపొందిన తొలి భారతీయ అమెరికన్‌గా ఘనత సాధించారని 2010 నుండి దాదాపు 8సం॥ల పాటు మేరీ ల్యాండ్ హౌస్ ఆఫ్ డెలిగేట్స్ సభ్యురాలిగా ఉన్నారని మేరీ ల్యాండ్‌లో మండలికి తెలుగువారు సత్కార సభ ఏర్పాటు చేస్తే ఆమె స్వయంగా వచ్చి పాల్గోన్నారని 2017లో అమరావతిలో జాతీయ మహిళా పార్లమెంట్ సమావేశం జరిగినప్పుడు ఆమె విజయవాడ వచ్చారని ఆ సంర్భంలో ఆమెను కలిసే అవకాశం కలిగిందని అన్నారు. ఆమె ఆసాధారణ వ్యక్తిత్వం తెలుగు మాలాలను మర్చిపోకపోవడం మన సంస్కృతి, సాంప్రసదాయాల పట్ల ఆమెకు యనలేని మక్కువ అని మండలి చెప్పారు. అమెరికా దేశ రాజకీయాల్లో తెలుగుజాతి గౌరవాన్ని పేంపొందించడం మనందరికి గర్వదాయకంగా అయ్యారన్నారు. భవిషత్‌లో ఆమె మరిన్ని ఉన్నత పదవిని పొందాలని మండలి అన్నారు.

పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : పాడి పరిశ్రమలో యువత ముందుకు రావాలని కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పిలుపునిచ్చారు. వక్కలగడ్డ పాలకేంద్రం సభ్యులకు డివిడెంట్ల పంపిణీ గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ రైతుల శ్రేయస్సుకు కృష్ణ మిల్క్ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా యూనియన్ పని చేస్తుందని తెలిపారు. వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ కూడా అభివృద్ధి చెందినప్పుడే కుటుంబాలు ఆర్థిక పరిపుష్టత పొందుతాయన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధి చేసే విధంగా యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 2021 22 సంవత్సరమునకు గాను రూ.లక్ష 70 వేల రూపాయలు డివిడెంట్లను, పాలు పోసేందుకు పాల క్యాన్లు రైతులకు అందజేశారు. పాల కేంద్రం అధ్యక్షులు మల్లుపెద్ది బోసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణ మిల్క్ యూనియన్ జిల్లా పాలకవర్గ సభ్యులు వేమూరి సాయి వెంకటరమణ, గోళ్ళ పూర్ణ మల్లికార్జునరావు, పామర్రు చిల్లింగ్ సెంటర్ మేనేజర్ గోపీనాథ్, వక్కలగడ్డ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, సూపర్‌వైజర్ తమ్మన సురేష్ కుమార్, అట్లూరి వెంకటేశ్వరరావు, పాతూరి మారుతీ రామరాజు, పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

15న వాహనాల బహిరంగ వేలం

విశాలాంధ్ర-బంటుమిల్లి : బంటుమిల్లి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్‌లో క్రైమ్ కేసులలో పట్టుబడిన వాహనాలను ఈనెల 15న బహిరంగ వేలం వేస్తున్నట్లు స్టేషన్ సీఐ ఆర్ జె సతీష్ బాబు తెలిపారు. 18 వాహనాలకు 18న ఉదయం 10 గంటలకు స్టేషన్ ఆవరణలో ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో వేలం ఉంద న్నారు. పాల్గొనవారు ప్రభుత్వం నిర్ణయించిన ధరలో పదో వంతు ధరావత్‌గా చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని వారు కోరారు. వివరాలకు 9347233319. కాల్ చేసి సంప్రదించవచ్చని తెలిపారు.

దూళవానిగూడెంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-పెదపారుపూడి : దూళవానిగూడెంలో క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో, లవ్ అండ్ కంపేషన్ మినిస్ట్రీస్ సౌజన్యంతో, బ్రదర్ సుజిత్ ప్రేమ్ పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో అన్ని వ్యాధులకు సంబంధించిన వైద్యులు డాక్టర్ గోర్ర్జి పృథ్వి, డాక్టర్ ఎస్ సత్యనారాయణ, సుమారు 105 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎం. రమణమూర్తి, ట్రెజరర్ జీ. కిరణ్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.

మండలంలో 7011 మందికి పింఛన్లు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలో అర్హులైన పింఛన్‌దార్లకు ప్రతి నెలా 1వ తేదీనే పింఛను అందజేస్తున్నారని ఎంపీడీఓ దారపు శ్రీనివాస్ గురువారం చెప్పారు. ఈ విధంగా అందిస్తున్న పింఛన్లు 7011 ఉన్నాయని అన్నారు. మండలంలోని 22 పంచాయతీలలోనూ స్థానిక వలంటీర్లు వీటిని అందిస్తున్నారనీ తెలిపారు.

స్వామిత్వాతోనే సమగ్ర అభివృద్ధి

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలో సమాచారాన్ని వివిధ రూపాలలో సేకరించి, గ్రామాలలో సమగ్ర అభివృద్ధి రూపకల్పన సాధ్యమౌతుందని ఎంపీడీఓ శ్రీనివాస్ గురువారం చెప్పారు. కేంద్రం ఆదేశాల మేరకు స్వామిత్వా పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్ కార్యక్రమాన్ని చేపట్టుట జరిగిందని ఆయన అన్నారు. తొలిదశలో ఆయా గ్రామాలకు చెందిన భూ ఉపరితలంపై డ్రోన్‌ల సహాయంతోనూ, రెండవ దశలో సరిహద్దుల నిర్ధారణ పైనా, మూడవ దశలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామాలలో నివశిస్తున్న ప్రజల అవుసరాలను గుర్తించేందుకు వారి వారి ఆర్థిక, జీవన విధానం, ఆరోగ్య స్థితి గతుల వంటి వాటిపై వివరాలను సేకరిస్తారన్నారు. సర్వేయర్, పంచాయతీ సిబ్బంది పాల్గొంటారని శ్రీనివాస్ తెలిపారు.

ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వపాఠశాలలు



విశాలాంధ్ర-గన్నవరం : సురంపల్లిలోని జెడ్పీ స్కూల్ భవన నిర్మాణ పనులను ఆగ్రామ ఎంపీటీసీ నిలిమా విద్య కమిటీ చైర్మన్. బి ఈశ్వరావుతో కలిసి గన్నవరం మండల జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్‌రాణి పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ తొందరగా నిర్మాణం పూర్తి చేయటానికి జరుగుతున్న పనులు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. సీఎం జగన్ పేద కుటుంబాలు బాగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలు అభివృద్ధిచేస్తున్నారని అన్నారు. ఈ అభివృద్ధిని చూసి ఇప్పటికే ప్రభుత్వ పాటశాలలో విద్యార్థుల సంఖ్య అధికంగా చేరుతున్నారని అన్నారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జి గోవిందరాజు, అసిస్టెంట్ ఇంజినీర్ బాలాజీ, విద్యాకమిటీ మెంబర్ కె నాగరాజు పాల్గొన్నారు.

చంద్రిక కుటుంబానికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని కొర్నుపాడు గ్రామానికి చెందిన రేమల్లి చంద్రిక ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ సీఎం ఆర్ ఎఫ్ కొరకు దరఖాస్తు చేయించి, శాంక్షన్ అయ్యేవిధంగా కూడా సహకరించి, బాధిత కుటుంబానికి రెండు లక్షల రూపాయలు వైయస్సార్సీపి జిల్లా మహిళా అధ్యక్షురాలు కైలే జ్ఞానమని చేతుల మీదగా, ఎంపీపీ గోగం సురేష్ ఆధ్వర్యంలో గురువారం మృతురాలి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గోళ్ళ సోమేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న బాలుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గూడూరు: ఆకుమర్రులో కమ్మగంటి రమణ, శాంతి కుమారి భార్యాభర్తలు గర్భిణీ స్త్రీ అయిన శాంతి కుమారి డెలివరీ నిమిత్తం హాస్పిటల్‌లో చేరారు. డెలివరీ సమయంలో భార్య శాంతికుమారి మగబిడ్డకి జన్మనిచ్చి శాంతకుమారి మృతి చెందింది. బిడ్డ ఆరోగ్య పరిస్థితి సరిగ్గా లేనందున చికిత్స నిమిత్తం పెడన టిడిపి ఇన్‌ఛార్జి కాగిత కృష్ణప్రసాద్ రూ.5 వేలు, గూడూరు మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ విభాగం రూ.17 వేలు, మల్లవోలు హెల్పింగ్ హాండ్స్ వారు రూ. 5 వేలు, బోలా. రాజేష్ రూ.3 వేలు పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్‌చే బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు గోపి నాగబాబు, అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్, ప్రత్తిపాటి శ్రీనివాసరావు, గూడూరు మండల ఎస్సీ సెల్ విభాగ సభ్యులు బేతాళ స్వామి, గుంటూరు వెంకటరత్నం, అట్లూరి శ్రీను, గద్దం నాగరాజు, పెనుమచ్చ అశోక్, ఉడుముల నరేష్, దోమతోటి సుధాకర్, గోవాడ కొండ పెనుమాకకొండ దాసరి వెంకన్న బాబు, పెనుమాక వినయ్ కమ్మగంటి స్వామి, మిట్ట వేణుబాబు, పార్టీ నాయకులు బత్తిన వీరబాబు బాసం శెట్టి శ్రీను గంజాల వెంకటేశ్వరరావు బల్లా రామ్ మోహన్ రావు మహమ్మద్ ఇమ్రాన్, ఎన్ ఎ బెగ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఖో-ఖో జిల్లా సినీయర్ పురుషులు, మహిళల శిక్షణ

విశాలాంధ్ర-గుడివాడ : జిల్లా ఖో-ఖో అసోసియేషన్ అధ్వర్యంలో ఎన్‌టిఆర్ స్టేడియం, ఎస్‌పిఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పురుషుల, మహిళల ఖో-ఖో శిక్షణ శిభిరం అక్టోబరు 26 నుండి ప్రారంభమై ఈ నెల 10న ముగిసినట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మడకా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఈదరలో ఈ నెల 11 నుండి 13వ తేది వరకు జరిగే 55వ రాష్ట్రస్థాయి పోటీలలో ఈ జట్లు పాల్గొంటారని అన్నారు. ఈ శిక్షణలో క్రీడాకారులకు సహకరించిన కె.ఆనందబాబుకు ప్రతేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు ఎన్.సుదీర్, వి.గోపి, తదితదరులు పాల్గొన్నారు.

డా॥ విజయలక్ష్మికి బ్రౌన్ సాహితీ పురస్కారం

విశాలాంధ్ర-గుడివాడ : తెలుగు భాషాభివృద్ధికి ఆంధ్ర భాషోద్ధారకుడు, చార్లెస్ ఫిలిప్‌బ్రౌన్ చేసిన సేవలు చిరస్మరణీయమని రూరల్ ఎంపిపి గద్దే పుష్పరాణి అన్నారు. గురువారం స్థానిక షా గులాబ్‌చంద్ ప్రథమశ్రేణి గ్రంథాలయంలో తెలుగుబాషా సమితి అధ్వర్యంలో సిపి బ్రౌన్ 224వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి పుష్పరాణి మాట్లాడుతూ వేమన పద్యాలను ఆంగ్లభాషలోకి అనువదించిన బ్రౌన్ తెలుగు భాషాకు ఎంతగోన్ కృషి చేశారన్నారు. అనతరం ప్రొఫసర్ డా॥ మండవ విజయలక్ష్మికి బ్రౌన్ 20222 సాహితీ పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా సమితి సమన్వయకర్త డిఆర్‌బి ప్రసాద్, గ్రంథాలయ అధికారిణీ కె.రామదేవి, సాహితీ వేత్తలు బివివి రమణ, డి.ఆనందమోహనబోసు, అవిరినేని వెంటేశ్వరరావు, సిహెచ్ శ్రీదేవి, ఆర్.వేణుబాబు, ఆర్‌కె రెడ్డి, నవీన్, సురేష్ మోహనబాబు, గ్రంథాలయ సిబ్బంది శాంతి, రవిచంద్ర, ప్రవల్లిక తదితరలు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో పేదలకు లబ్ధి : ఎమ్మెల్యే కైలే

విశాలాంధ్ర-కూచిపూడి : రాష్ట్రంలో నవరత్నాలతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టి పేదలను ఆదుకొంటున్నారని పామర్రు ఎమ్మెల్యే కైలేఅనిల్ కుమార్ పేర్కొన్నారు. మొవ్వ మండలం అవిరిపూడి గ్రామంలో రెండో రోజు గురువారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ విధానాలను ప్రజలకు వెల్లడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా సంక్షేమ పథకాలనువైఎస్ జగన్మోహన్ రెడ్డి రూపొందించి అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగు ఝాన్సీ లక్ష్మి, ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పీటీసీ రాజులపాటి పార్వతి, ఉప సర్పంచ్ చేబ్రోలు రంగమ్మ, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, పార్టీ నాయకులు ఏనుగు మోహన్ రావుతో పాటు పలు గ్రామాల నాయకులు, తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జీ. సుధా ప్రవీణ్, వివిధ శాఖల ఏ ఈ లు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అమరావతే రాజధానిగా ప్రకటించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వస్తున్న సందర్భంగా రాజధాని అమరావతి మాత్రమే ఉండే విధంగా స్పష్టమైన ప్రకటన చేయాలని దానికి ముఖ్యమంత్రి కట్టుబడి ఏండే విధంగా చర్యలు తీసుకొవాలని పరిణామాలపై అమరావతి బహుజన జెఏసి అధ్యక్షులు పోతుల బాలకోటయ్య డిమాండ్ చేశారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ ఎపికి వస్తున్న సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి లక్షల మందితో స్వాతగం పలికేలా ఏర్పాటు చేశారని ఎద్దేవ చేశారు. రాజధాని లేని రాష్ట్రంగా మార్చిన ఘనత జగన్‌దే అన్నారు.తల్లిని చంపి బిడ్డని బతికించారన్న మోడీ ఎందుకు స్పందించటం లేదన్నారు. అమరావతి పరిరక్షణ సమితి నాన్ పొలిటికల్ జెఏసి నాయకులు పి.వి. మల్లిఖార్జునరావు మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలు పర్యటన సందర్భంగా సుమారుగా 10,500 కోట్ల రూపాయల ప్రాజెక్టుని ప్రారంభించడానికి అలాగే జాతికి అంకి చేయడానికి విశాఖపట్నంకు వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని స్వాగతం తెలిపుతున్నామన్నారు.అనంతపురం నుంచి అమరావతి వరకు నిర్మించ తలపెట్టినటువంటి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేరైల్వే జోన్ గురించి దృష్టి సారించి స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు.32 మంది బలిదానాలతో ఏర్పాటు అయిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఆర్థిక పరమైనటువంటి అంశాలను చూపుతూ ప్రైవేటీకరణ చేయటాన్ని విరమించుకొవాలన్నారు.అమరావతి రాజధానిగా కొనసాగించాలని ముఖ్యమంత్రికి చెప్పి మూడు ముక్కలాటకి చమర గీతం పాడాలన్నారు. మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ మాట్లాడుతూ రాష్ట్రానికి రాజధాని ఏదంటే సమాధానం లేదన్నారు.ఆంధ్ర రాష్ట్రానికి ఏకైక రాజధాని అమరావతిగా కొనసాగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత మహిళా జెఏసి కన్వీనర్ అంకం సువర్ణ కమల, మామిడి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

విశాలాంధ్ర-కూచిపూడి : ఖరీఫ్ సీజన్లో కొనుగోలు చేసే దాన్యం విషయంలో రైతులను ఏ విధమైన ఇబ్బందులకు గురికాకుండా చూడాలని మొవ్వ తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ సూచించారు. కూచిపూడి రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు సంబంధించిన పరికరాలను, కరపత్రాలను మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులకు గురువారం పంపిణీ చేసి, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కూచిపూడి విఆర్‌ఓ ఎం.ఖాశిం, సచివాలయాల వి ఏ ఏ లు జే కుమార్ సోమేశ్వరరావు (కూచిపూడి), ఎస్ కె. ఎస్ . హుస్సేన్ (కాజ-1)కే .శివరాం కుమార్ (మంత్రి పాలెం), డి సుజన (కోసూరు), జి అంజలి (పెదముత్తేవి), ఎస్.కె.ప్రత్యూష (భట్లపెనుమర్రు), లతోపాటు డీసీఎంఎస్ సిబ్బంది పాల్గొన్నారు. ఆయా కేంద్రాలకు డిజిటల్ స్కేల్, హస్కర్, ఎనామిల్ ప్లేట్స్, పోడర్, బ్యానర్లుపంపిణీ చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగపరచుకోండి : ఎంపీపీ వేమూరి రజిని

విశాలాంధ్ర-ఘంటసాల: రైతులు దళారుల చేతిలో రైతులు మోసపోకుండా ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి కనీస మద్దతు ధర వచ్చేలా రైతులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగ పరుచుకోవాలని ఎంపీపీ వేమూరి రజిని కుమారి పేర్కొన్నారు. తహసిల్దార్ బి రామానాయక్, వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, సర్పంచ్ బి వెంకటేశ్వరమ్మ ఎంపీడీవో కే వి సుబ్బారావు మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావు యువనేత వేమూరి ప్రవీణ్, ఘంటసాల పిఏసిఎస్ అధ్యక్షులు వేమూరి రత్న శేఖర్, గొర్రెపాటి గోపాలకృష్ణ, కార్యదర్శి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి కోసం రైతుల రిలే దీక్షలు

విశాలాంధ్ర-బంటుమిల్లి : గతంలో ఎన్నడూ లేనివిధంగా దాల్వా పంట సాగునీటి కోసం రైతులు రిలే దీక్షలో ప్రారంభించారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేశారు. తొలి రోజు రిలే దీక్షలో పెందురు గ్రామ రైతులు రిలే దీక్షలో పాల్గొన్నారు. దీక్షా శిబిరానికి పరిశీల ప్రాంత రైతులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాల్వా పంట సాగునీటి కోసం రిలే దీక్షలు చేయవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరిశెట్టి నాగేశ్వరరావు, లంకదాసుల అజయ్ ఘోష్, సుజ్ఞానం జనార్ధన రావు, వంగల రాజు, పిన్నింటి బోస్, వెంట్ర పాటి సురేష్, ప్రతి గాంధీ, నాగార్జున, తోట రాము, ప్రతి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

ఫిజికల్ పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ



విశాలాంధ్ర-గన్నవరం : వీరపనేనిగూడెంలోని కొండ పోరంబోకు స్థలాలలో నివాసాలు ఏర్పరచుకుని 40 ఏళ్ళుగా నివశిస్తున్న 64 మంది నిరుపేదలకు ఎమ్మెల్యే డా.వల్లభనేని వంశీ ఫిజికల్ పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కొద్ది రోజుల క్రితం ఎమ్మెల్యే వంశీ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వీరపనేనిగూడెం గ్రామంలో పర్యటించిన సందర్భంగా ఆయా నిరుపేదలు ఆయనను కలిసి తాము గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నప్పటికీ తమవద్ద ఏవిధమైన కాగితపూర్వక ఆధారాలు లేవని, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా తమకు ఫిజికల్ పొజిషన్ సర్టిఫికెట్లు ఇప్పించవలసిందిగా కోరారు. వెంటనే స్పందించిన ఆయన సర్టిఫికెట్ల జారీకి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సదరు ఆదేశాల ప్రకారం జారీ చేసిన పత్రాలను ఎమ్మెల్యే వంశీ గన్నవరం పట్టణంలో పంపిణీ చేశారు. తమ సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వంశీకి ఆయా నిరుపేదలు కృతజ్ఞతలు తెలిపారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ఉద్యోగుల సమస్యలపై చిత్తశుద్ధితో కృషి చేయాలి

ఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్

విశాలాంధ్ర-కంచికచర్ల : ఉద్యోగులకు, పెన్షనర్లకు సంబంధించిన అనేక సమస్యలు సాధించే క్రమంలో నూతనంగా ఏర్పడిన కంచికచర్ల ఎన్జీవో అసోసియేషన్ యూనిట్ కార్యవర్గం దృఢ సంకల్పంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఏ. విద్యాసాగర్ అన్నారు. పీఆర్సీ, డీఏ, పెండింగ్ బిల్లుల మంజూరు, సీపీఎస్ రద్దు వంటి పలు అంశాలు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర అపరిష్కృతంగా ఉన్నాయని, వీటన్నింటినీ సాధించే క్రమంలో నూతనంగా ఏర్పడిన కంచికచర్ల ఎన్జీవో అసోసియేషన్ యూనిట్ కార్యవర్గం చిత్తశుద్ధితో దృఢ సంకల్పంతో పనిచేయాల్సిన అవసరం ఉందని, వారికి ఉద్యోగులందరూ తమ చేయూతను తోడ్పాటును అందించాల్సిన ఆవశ్యకత ఉన్నదని జిల్లా అధ్యక్షుడు ఏ విద్యాసాగర్ అన్నారు. ఎన్జీవో సంఘం కంచికచర్ల తాలూకా యూనిట్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం గురువారం స్థానిక ఎన్జీవో హోంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు పేన్షనర్స్ సకాలంలో 1న జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కంచికచర్ల తాలూకా యూనిట్ పరిధిలోని ఉద్యోగులకు సంబంధించిన ఏ అంశాన్ని అయినా జిల్లా నాయకత్వం దృష్టికి తెస్తే పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జి రామకృష్ణ, బి ఆర్ నాగేంద్ర, బి సతీష్ కుమార్, విజయవాడ నగరశాఖ అధ్యక్షుడు జె స్వామి. సంయుక్త కార్యదర్శి సివిఆర్ ప్రసాద్, ఏవి శివారెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం ప్రారంభం

విశాలాంధ్ర-గంపలగూడెం : ప్రజా సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి అన్నారు. గురువారం ఆర్లపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామంలోని 40లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి శ్రీలక్ష్మి, ఎంపీడీవో పై పిచ్చిరెడ్డి, మండల స్థాయి వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రభుత్వ సిబ్బంది పలువురు ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నత్తనడకన నగర అభివృద్ధి

- ముందుకు కదలని అభివృద్ధి పనులు
- నిలిచిన గుణదల-నున్న ఆరోబీ నిర్మాణం
- నగరానికి రావటానికి శివారు ప్రాంత వాసుల ఇక్కట్లు

విశాలాంధ్ర-విజయవాడ : విజయవాడ నగరంలో అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. రాజధాని ఎక్కడ ఏర్పాటు చేసినా రాష్ట్రం మధ్యలో ఉన్న ప్రాంతం కావటంతో అభివృద్ధి చెందాల్సిన నగరం విజయవాడ. రాష్ట్రం విడిపోక ముందే నిర్ణయించిన ప్రణాళికలు ఇప్పటికీ అమలు కాలేదు. ఇందుకు ఉదాహరణ గుణదల-నున్న రైల్ ఓవర్ బ్రిడ్జి. 2009లో రోడ్లు భవనాలశాఖ గుణదల వద్ద బ్రిడ్జి నిర్మించటానికి శంకుస్థాన చేశారు. 2012 నాటికి బుడమేరుకు వాగుకు నున్న వైపు నాలుగు పిల్లర్లు, రెండు పిల్లర్ల మధ్య బీమ్‌లు నిర్మించారు. కారణాలు ఏమిటోగాని అర్థాంతరంగా బ్రిడ్జి నిర్మాణం ఆగిపోయింది. ప్రస్తుతం ఆ బీమ్‌లు కూడా శిథిలావస్థకు చేరాయి. ప్రభుత్వాలు, ఎమ్మెల్యేలు మారుతున్నా పట్టించుకునే నాథుడు కరువైయ్యాడు. నగరంలో 1వ డివిజన్ పరిధిలో ఉన్న గుణదల కాల్వగట్టు ప్రాంతం బాగా వెనుకబడిన ఉంటుంది. రైవస్ కాల్వ, ఏలూరు కెనాల్, బుడమేరు వాగు, విజయవాడ-గుడివాడ రైల్వేలైన్, విజయవాడ-విశాఖపట్నం రైల్వే లైన్‌లు వరుసగా ఉండటంతో ఒక ప్రాంతంలోని వారు మరో చోటకు వెళ్లాలంటే నానా అవస్థలు పడాల్సి వస్తుంది. ప్రస్తుతం గుడివాడ రైల్వేలైన్ డబ్లింగ్ చేశారు. విశాఖ లైన్ ట్రిప్లింగ్ పనులు చేస్తున్నారు. రైళ్ల ట్రాఫిక్ పెరిగితే గేటు వేయటం, తీయటం కష్టంగా మారుతుంది. ఈ ప్రాంతంలో దాశాబ్దాల నాడు నిర్మించిన చిన్న వంతెనలు శిథిలావస్థకు చేరాయి. ఎప్పుడు ఏ ప్రమాదం ముందుకొస్తుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ బ్రిడ్జిని ఏలూరు రోడ్డు వైపు ఏవిధంగా అనుసంధానం చేయాలనే అంశంపై గందరగోళం నెలకొనటం, రాష్ట్రం విడిపోయిన తరువాత మెట్రోరైలు ప్రాజెక్టు ఎలైన్‌మెంట్ ఈ మార్గంలో వస్తుందని భావించటంతో నిర్మాణం నిలిచిపోయింది.

కూలిన బుడమేరుపై వంతెన

2019 ఎన్నికల ముందు బుడమేరుపై ఉన్న వంతెన కూలిపోవటంతో ఆనాటి ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు పెద్ద తూము ఏర్పాటు చేసి తాత్కాలికంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూశారు. దానికే అప్పుడప్పుడు మరమతులు చేస్తూ ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. దేవీనగర్, ఆదర్శనగర్, మధ్యకట్ట, పడవల రేవు గుణదల ప్రాంతాల వాసులు ఈ వంతెనలపై నుంచే రాకపోకలు సాగిస్తున్నారు. సూరంపల్లి, నున్న, కండ్రిక ప్రాంతాలకు కూడా ఈ మార్గం దగ్గరగా ఉండటంతో ఎక్కువ మంది ఈ రోడ్డులో ప్రయాణం చేస్తున్నారు. నగర శివారు గ్రామం నున్నకి వెళ్లాలంటే సింగ్‌నగర్, రామవరప్పాడు వద్ద నిర్మించి ఫ్లైఓవర్ ద్వారా చేరుకోవాల్సి ఉంటుంది. ఈ రైల్వే బ్రిడ్జి పూర్తైతే నగర శివారు గ్రామాలు విజయవాడ నగరంతో అనుసంధానం అవుతాయి. ఈ రెండు బ్రిడ్జి మార్గాల మధ్య దాదాపు 15 కిలోమీటర్ల దూరం ఉంటుంది. రామవరప్పాడు ఫ్లైఓవర్ హైవే. నగరానికి చాలా దూరంగా ఉంటుంది. దాంతో అందరూ సింగ్‌నగర్ ఫ్లైఓవర్‌ను వినియోగిస్తున్నారు. దీనితో ఈ బ్రిడ్జిపై టాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో ఉద్యోగులు, విద్యార్థులు, పనులకు వేళ్లే వారు అనేక ఇక్కట్లకు గురవుతున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో నున్న-గుణదల ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. కానీ నేటికీ పనులు ముందుకు సాగడం లేదు. విజయవాడ నగరానికి అనుసంధానం సరిగా లేనందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి నున్న-గుణదల ఫ్లైఓవర్ బ్రిడ్జిని పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

హైకోర్టు పరిధిలో ఉంది : ఏఈఈ శశిభూషణ్

ఈ బ్రిడ్జి పనులు త్వరగా ప్రాంభించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ నెల రోజుల క్రితం నిర్వహించిన సమీక్షా సమావేశంలో సూచించారు. ఈ విషయమై ఏఈఈ శశిభూషణ్‌ను వివరణ కోరగా ఈ బ్రిడ్జి నిర్మాణం నిమిత్తం భూ సేకరణకు సంబంధించిన కేసు హైకోర్టు పరిధిలో ఉన్న కారణంగా పనులు చేపట్టలేదు. హైకోర్టు తీర్పు అనంతరం తదుపరి కార్యక్రమాలు చేయాల్సి ఉంటుందని తెలిపారు.

రాజకీయ కారణాలతో ఆగిపోయింది : ఎల్.శివకుమార్ స్థానికుడు

రాజకీయ కారణాల వలనే బ్రిడ్జి నిర్మాణం ఆగిపోయిందనేది నా అభిప్రాయం వ్యక్తం చేశాడు. భూ నిర్వాసితులకు సరైన ప్యాకేజీ ఇస్తే సమస్య వచ్చేది కాదు. అక్కడ మూడు వంతెనలు శిథిలావస్థకు చేరాయి. నిత్యం ట్రాఫిక్ రద్దీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఆగిపోయిన రైల్ ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేసి ప్రజలను ఇబ్బందుల నుంచి గట్టెక్కించాలని కోరారు.

కొమ్మినేనికి ఏపీయూడబ్ల్యూజే అభినందనలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : సీ రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధుల బృందం గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు అవసరమైన శిక్షణా తరగతులను నిర్వహిస్తూ అందుకు తగిన విధంగా పుస్తకాలను ముద్రించి జర్నలిస్టులకు పంపిణీ చేస్తామన్నారు. కొమ్మినేనిని కలిసిన అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి అభినందించిన వారిలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, విజయవాడ అర్బన్ అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, కొండా రాజేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు నిమ్మరాజు చలపతిరావు,ఆర్ వసంత్,ఐజేయూ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దారం వెంకటేశ్వరరావు, దాసరి నాగరాజు, ప్రెస్ అకాడమి కార్యదర్శి తిలక్ తదితరులు ఉన్నారు.

ఇద్దరు పాత నేరస్థుల అరెస్టు

రూ.10 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం

విశాలాంధ్ర-విజయవాడ క్రైమ్: చెడు వ్యసనాలకు బానిసలై, చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు పాత నేరస్థులను సీసీఎస్ పోలీసులు గురువారం అరెస్టు చేసి, వారి నుంచి సుమారు రూ.10లక్షల చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సీసీఎస్ సీఐ కృష్ణ గురువారం వివరాలను వెల్లడించారు. న్యూఆర్ఆర్ పేటకు చెందిన కోన నాగ దుర్గామోహన్, కేదారేశ్వరపేటకు చెందిన కటారి వెంకటేశ్వర్లు తాళాలు వేసిన ఇంటిని లక్ష్యం చేసుకుని చోరీలకు పాల్పడుతున్నారు. దొంగతనాల్లో జైలుకి వెళ్లి వచ్చి రైల్వే ట్రాక్ సమీపంలోని నివాసుసంటూ తాళాలు వేసిన ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు. ఈనేపథ్యంలో మాచవరం బుల్లెమ్మవారివీధి, మధురానగర్, సీతన్నపేట అంతేకాకుండా తెలంగాణా రాష్ట్రాంలో ఖాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలోని ఓ ఇంటికి దొంగతనాలకు పాల్పడ్డారు. చోరీ చేసిన సొత్తును వన్‌టౌన్ శివాలయంవీధిలో అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నారని సమాచారంతో పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 160 గ్రాముల బంగారం, 1500 గ్రాముల వెండి అభరణాలు, రూ.24 వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు. చోరీ కేసు చేధించిన సీసీఎస్ పోలీసులకు ఎన్టీఆర్ జిల్లా కాంతిరాణా అభినందించారు.

కవులూరులో చోరీ

విశాలాంధ్ర-విజయవాడ క్రైమ్: జి.కొండూరు మండలం కవులూరులో గురువారం చోరీ జరిగింది. గ్రామానికి చెందిన రాంబాబు తన భార్యతో ఇంటికి తాళం వేసి వ్యక్తిగత పని నిమిత్తం ఇబ్రహీపట్నం వెళ్లారు. తిరిగి ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళం పగలకొట్టి ఉంది. ఇంట్లో ఉండాల్సిన రూ.50వేలు నగదు, 120 గ్రాముల బంగారం ఆభరణాలు చోరీకి గురయ్యాయి. బాధితులు ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేస్తున్నారు.

గోసంరక్షణకు రూ.10 వేలు విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం గో సంరక్షణకు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం తూటిగుంట్ల గ్రామానికి చెందిన పాపినేని అప్పారావు మోనా దంపతులు రూ.10,116 విరాళంగా ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావుకు అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్లు బద్దుల కృష్ణ మోహన్, జీఎస్‌వి ప్రసాద్, స్టోర్ ఇంచార్జ్ సిహెచ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

డివిజనల్ ఆఫీస్ స్టాఫ్ క్యాంటీన్ పునఃప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : పరిశుభ్రతతో నాణ్యమైన ధరకు భోజనం, టిఫిన్ డివిజనల్ ఆఫీస్ సిబ్బందికి ఔట్ స్టేషన్ సిబ్బందికి సబ్సిడీ ధరలకు అందిస్తారని సిబ్బంది ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ శివేంద్ర మోహన్ సూచించారు. కొవిడ్-19తో మూడు సంవత్సరాలుగా డివిజనల్ ఆఫీస్ స్టాఫ్ క్యాంటీన్ మూసి వేశారు. దానిని గురువారం డిఆర్ఎం పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్మినిస్ట్రేషన్ నిర్వహిస్తున్న డివిజనల్ ఆఫీస్ స్టాఫ్ క్యాంటీన్, ప్రధాన కార్యాలయానికి హాజరయ్యే డివిజనల్ ఆఫీస్ సిబ్బందికి,ఔట్ స్టేషన్ సిబ్బందికి అధిక సబ్సిడీ ధరలకు భోజనం, టిఫిన్, స్నాక్స్,ఇతర రిఫ్రెష్‌మెంట్లను అందజేస్తుందన్నారు. సిబ్బంది సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో డివిజన్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. కొత్త క్యాంటీన్ సిబ్బందికి ఎంతగానో ఉపయోగ పడుతుందని, బయట కంటే నాణ్యమైన ధరకు భోజనం, టిఫిన్ అందజేస్తామని చెప్పారు. విజయవాడ డివిజన్‌లోని కార్మిక సంఘాలు తరుపున అసోసియేషన్ సభ్యులు ముందుకు వచ్చి క్యాంటీన్ పునరుద్ధరణకు అవసరమైన వస్తువులను స్పాన్సర్ చేసినందుకు అభినందించారు.అనంతరం వంటగది, వాష్ ఏరియా, స్టోరేజీ ఏరియాను పరిశీలించి పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆహారం, సేవల నాణ్యతలో రాజీ పడవద్దని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎంలు డి. శ్రీనివాసరావు, ఎమ్.శ్రీకాంత్, సీనియర్ డిపిఓ ఎమ్ బి మురళీధర్, ఇ.శాంతారామ్, పి చంద్రశేఖర్ బాబు, కె శ్రీధర్, బి సాయిలా సుధాకర్, షాహబాజ్ హనూర్, పి. మాణిక్యరావు, కె.శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యావ్యవస్థలో సమూల మార్పులు

విశాలాంధ్ర- కంచికచర్ల : విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాంది పలికారని నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు తెలిపారు. కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో 65 లక్షల రూపాయలతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ జగన్ మోహన్ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్యారంగంలో సమూల మార్పులకు నాంది పలికారని, నాడు నేడు కార్యక్రమం ద్వారా వేల కోట్లు ఖర్చు చేస్తూ ప్రభుత్వ పాఠశాల రూపురేఖలు మారుస్తున్నారని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి జగన్ మోహన్ రెడ్డి తీసుకుంటున్న చర్యలు యావత్ దేశం గమనిస్తున్నదని, విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. పాఠశాల నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించడంతోపాటు త్వరగా పూర్తిచేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పనులను అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, తహసిల్దార్ రాజకుమారి, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నాగరాజుకు తాతయ్య పరామర్శ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక తూర్పు బజారునకు చెందిన మార్కపుడి నాగరాజు కొంతకాలంగా లివర్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతూ హాస్పటల్లో, ట్రీట్మెంట్ అనంతరం డిశ్చార్జ్ అయిన విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గురువారం గృహానికి వెళ్లి నాగరాజును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సతీష్, ముండ్లపాటి ప్రభాకర్, భవనారి సుబ్బారావు, ముండ్లపాటి రాము, పొట్టపింజర రాము తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి సంజాయిషీ నోటీసు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండలంలో ఒక ఉపాధ్యాయునికి సంజాయిషీ నోటీసు జారీ చేసినట్లు ఎంఈఓ సీహెచ్.రామకృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, పాఠశాల ప్రాంగణంలో పెరిగిన చెట్లను ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ప్రధానోపాధ్యాయుడు కారుమంచి దేవదాస్ గాంధీ నరికివేశారన్నారు. దీనికి తోడు నరికిన చెట్లలో టేకు వృక్షం ఉందని, ఇందుకు సంబంధించి అటవీశాఖ నుంచి అనుమతులు పొందలేదన్నారు. ఈ విషయాలపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంజాయిషీ నోటీసు జారీ చేసినట్లు ఆయన వివరించారు.

విస్సన్నపేట బస్ స్టేషన్ తిరువూరు పరిధిలోకి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: నూజివీడు బస్ డిపో పరిధిలో ఉన్న విస్సన్నపేట బస్‌స్టేషన్‌ను ఇకపై తిరువూరులో విలీనం చేస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా రీజియన్ మేనేజర్ ఎం.వై.దానం తెలిపారు. జిల్లా విభజన నేపథ్యంలో నూజివీడు ఏలూరు జిల్లా పరిధిలోకి వెళ్లటంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇకపై విస్సన్నపేట బస్టాండ్ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన, పర్యవేక్షణను తిరువూరు డిపోకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఆయనతోపాటు తిరువూరు డిపో మేనేజర్ ఎ.వేణు ఉన్నారు.

సీలింగ్ భూములకు పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-తిరువూరు: ఎంతోకాలంగా తాము సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని మండలంలోని ఎర్రమదు గ్రామ సన్న చిన్నకార్ రైతులు తిరువూరు తాహసిల్దారు సురేష్ బాబును కోరారు. మండలంలోని ఎర్రమాడు సచివాలయంలో గురువారం రైతులతో సమావేశం నిర్వహించిన తహసిల్దారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 30 సంవత్సరాలకు పైగా తాము సీలింగ్ భూములను సాగు చేసి జీవిస్తున్నామని ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయాలని కోరారు. నిబంధనల మేరకు విచారించి చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శిరీష ,విఆర్వో జమలయ్య, సర్వేరు దుర్గాప్రసాద్, గ్రామ సర్పంచ్ బుర్ర మాధవి, పాల్గొన్నారు.

సీఎన్జీ సెగ్మెంటులోకి ప్రవేశించిన టయోటా కిర్లోస్కర్ మోటార్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : తన కస్టమర్-ఫస్ట్ ఫిలాసఫీకి అనుగుణంగా, టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) సీఎన్జీ సెగ్మెంట్లోకి తన ప్రవేశాన్ని ప్రకటించింది. తద్వారా టయోటా గ్లాంజాస్ , అర్బన్ క్రూయిజర్ హైరైడర్ మోడల్ లైనప్ రెండింటిలోనూ వినియోగదారులు ఎంచుకోవడానికి మరిన్ని మోడళ్లను అందిస్తుంది. తద్వారా, భారతీయ వినియోగదారులు వివిధ రకాల రవాణా అవసరాలను తీరుస్తుంది. టీకేఎం సేల్స్, స్ట్రాటజిక్ మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ మాట్లాడుతూ అత్యంత డిమాండ్ ఉన్న రెండు మోడళ్లు టయోటా గ్లాంజా, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ కోసం సీఎన్జీ వేరియంట్లలో డ్రైవింగ్ అందిస్తున్నామన్నారు. టయోటా వాహనాలు అందించే పూర్తి మానసిక ప్రశాంతతతో కూడా ప్రయోజనం పొందుతారన్నారు.

జాతీయస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు ఏపీ జట్లు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : మధ్యప్రదేశ్ భూపాల్ జిల్లాలోని విధిషా పట్టణంలో ఈనెల 12 నుంచి 14 వరకు జరుగుతున్న 41వ జాతీయస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ బాల బాలికల జట్లు విజయవాడ నుంచి గురువారం బయలుదేరాయి. జాతీయస్థాయి పోటీల్లో క్రమశిక్షణతో రాణించి రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ గోగులమూడి తెలిపారు. ఎంపికైన జట్లకు కోచ్ మేనేజర్లుగా పోకతోట శ్రావణి, నంద్యాల పరమేశ్వర్ రెడ్డి వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు బొల్లెద్దు భాగ్యరాజు, సురేష్ కుమార్, పద్మావతిలు పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

బాలుర జట్టు: ఎన్ హనీఫ్, పి హేమంత్ (కృష్ణాజిల్లా), నవీన్ (గుంటూరు), దేవిడ్ (నెల్లూరు), కార్తీక్ రెడ్డి, ఉపేంద్ర (కర్నూల్), ఎస్ ఆర్ నావాఫ్, ఎస్ సురేష్ (చిత్తూర్), ఎం శ్రీరాం శంకర్ (వెస్ట్ గోదావరి) కె శ్రీ విజయ్ కుమార్ (ఈస్ట్ గోదావరి) చంద్ర శేఖర్ (ప్రకాశం), కుళాయి రెడ్డి(కడప)

బాలికల జట్టు: ఎన్ షాలిని, కె లిఖిత,డి పురందేశ్వరి (కర్నూల్), ఎం షాలిని, వి మాలిని (చిత్తూరు),వి గౌతమీ, జి అమూల్య, సి హెచ్ లక్ష్మి (నెల్లూరు), ఎం మధురిమా,కె గీతికా తులసి, ఎ చంద్రిక, పి గౌతమీ ఎంపికైయ్యారు.

కాంటినెంటల్ చెస్ ఛాంపియన్‌షిప్ విజేతకు అభినందనలు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ప్రతిష్టాత్మక ఆసియా కాంటినెంటల్ చెస్ ఛాంపియన్ షిప్ లో ఆంధ్రప్రదేశ్ కి చెందిన మహిళా గ్రాండ్ మాస్టర్ (డబ్ల్యూజీఎం) నూతక్కి ప్రియాంక మహిళల విభాగంలో ప్రియాంక 6.5 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి రజత పతకం సాధించింది. ఈ సందర్భంగా ప్రియాంక గురువారం శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి, శాప్ ఎండీ ఎస్.ప్రభాకరరెడ్డిలను కలిసి అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు, విదేశీ కోచ్ ద్వారా శిక్షణ తీసుకునేందుకు ఆర్థిక సహకారం అందించాలని కోరారు. శాప్ చైర్మన్, వీసి అండ్ ఎమ్‌డిలు సానుకూలంగా స్పందించారు. అనంతరం ప్రియాంకను ఘనంగా సత్కరించారు. త్వరలో శ్రీలంక, ప్యారిస్ లలో జరగనున్న పోటీల్లో విజయం సాధించడంతో పాటు మరిన్ని విజయాలు సాధించి రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింపచేయాలని కోరారు.

జిల్లాస్థాయి స్కూల్‌గేమ్స్ అండర్-19 జట్ల ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : స్థానిక పిబి.సిద్దార్థా జూనియర్ కళాశాల ప్రాంగణంలో జిల్లా స్థాయి అండర్-19 స్కూల్ గేమ్స్ బాలుర జట్లను ఎంపిక చేసినట్లు అండర్-19 స్కూల్ గేమ్స్ అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి వి.రవికాంత తెలిపారు. ఈ పోటీలను ఆర్ఐఓ పి.రవికుమార్, ఎన్టీఆర్ జిల్లా డివిఈఓ సిఎస్ఎస్ఎన్.రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ మండవ సాంబశివరావు ముఖ్యఅతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారన్నారు. కబడ్డీ ఖోఖో, బ్యాడ్మింటన్, త్రోబాల్ క్రీడాంశాలలో 20 కళాశాలల నుంచి 325 మంది క్రీడాకారులు పోటీపడ్డారన్నారు.

కాపులు మరోసారి మోసపోవద్దు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో కాపు, తెలగ బలిజ, ఒంటరి సామాజిక వర్గాలను ఇప్పటి వరకు అన్ని రాజకీయ పక్షాలు తమ అవసరాలు కోసం వాడుకున్నాయి కాని మా అభివృద్ధి ,సంక్షేమంపై మాటలు చేప్పడం ఆ తరువాత మడమ తిప్పటం జరుగుతుందిన ఇక నుండి అటువంటి మోసానికి గురి కాకుండా రాష్ట్రంలో టిడిపి,వైసిపికి ప్రత్యామ్నాయంగా బీసీల సహాయంతో కాపు ముఖ్యమంత్రిగా ఎన్నిక చేసిన వారికే తాము పూర్తి మద్దతు తెలపాలని ఈ వేదిక ద్వారా పిలుపు నిస్తున్నామని కాపు నాయకులు తెలిపారు. గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం కాపు ఐక్య వేదిక (నాన్ పొలిటికల్), సామాజిక న్యాయ పోరాట వేదిక పేరుతో ఐక సమావేశం నిర్వహించారు. కాపు ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ఛైర్మన్ జానసాముల నాగేంద్రకుమార్ మాట్లాడుతూ అన్ని కాపు సంఘాలను కలుపుకొని కాపుల సమస్యల పరిష్కారంనకు కృషి చేస్తాం అన్నారు. కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులాల వారు మిగతా కులాల అయిన బిసి, ఎస్సీ,ఎస్టీలను కలుపుకొని కాపు గాని బీసీ నాయకుడను గాని సీఎంను చేసుకుందామని పిలుపు నిచ్చారు. అందుకోసం రాష్ట వ్యాప్తంగా సమావేశాలు ఏర్పాటు చేసి అన్ని కులాల వారిలో చైతన్యం తీసుకొస్తాం అన్నారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే టిడిపి నాయకులు బోండా ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ రాష్టంలో కోటి 35లక్షల మంది కాపులు ఉన్నారన్నారు. సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్‌లొ మన రాష్ట్రంలో 5 శాతం కాపులకు రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్టంలో కాపు కార్పొరేషన్ పెట్టి నిధులు ఇచ్చింది టిడిపి పార్టీ అన్నారు.కాపు నాయకులు ఏ పార్టీలలో ఉన్నా కాపుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. దాసరి రాము మాట్లాడుతూ రాష్ట్రంలో 70 సం.రాల నుండి ప్రజాస్వామ్య దేశంలో కేవలం రెండు కులాలే పరిపాలిస్తున్నారని ఇతరులకు అవకాశం కల్పించకుండా చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో సామాజిక న్యాయ పోరాట వేదిక వర్కింగ్ చైర్మన్ జంగాల సింగరయ్య యాదవ్,కందుల సాంబశివరావు గౌడ్,కాపు ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ పెద్దిరెడ్డి మహేష్,కాకిలేటి హరినాథ్, కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు బేతు రామ్మోహన్, పంచాది రంగారావు, నల్లజర్ల వెంకటరామారావు, బుల్లెట్ ధర్మ రావు,బొగ్గుల గుర్రప్ప నాయుడు పాల్గొన్నారు.

సైన్స్‌తోనే సమాజ ప్రగతి పురోగతి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : శాంతి అభివృద్ధి నినాదంతో ఐక్యరాజ్య సమితి ప్రకటించిన ప్రపంచ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని విశ్వం ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆధునిక సమాజంలో శాస్త్రీయ దృక్పథంపై చర్చా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో గోరా సైన్స్ సెంటర్ సంచాలకులు జీ నియంత మాట్లాడుతూ సైన్స్ వల్ల సమాజం మూడు అడుగులు ముందుకు వేస్తుంటే మతం మూఢ విశ్వాసాల వల్ల మరో ఆరు అడుగులు వెనక్కు పోతుందన్నారు.న్యాచురల్ సైన్స్‌కు సూడో సైన్స్‌కు మధ్య నిరంతర ఘర్షణ జరుగుతూనే ఉందన్నారు.హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షులు నార్నే వెంకట సుబ్బయ్య నాస్తికోద్యమ నాయకులు మోతుకూరి అరుణ కుమార్ మాట్లాడుతూ రాకెట్ ప్రయోగాలు చేసే శాస్త్ర వేత్తలు మతాచారంలో పూజా క్రతువులు చేస్తూ సమాజాన్ని అపహాస్యం చేస్తున్నారని అన్నారు. గ్రహణం వాస్తు జోతిష్యం రంగు రాళ్ల పేరుతో సమాజాన్ని తప్పు త్రోవ పట్టిస్తూ ఉన్నారని అవేదన వ్యక్తం చేశారు.యూనివర్స్ మాట్లాడుతూ సైన్స్ మన జీవన విధానం అని చాటి చెప్పాలని, భూత భవిష్యత్ వర్తమానాన్ని తెలిపే శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రపంచానికి ప్రకటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల ప్రతినిధులు జే.సత్యనారాయణ, డి.తిరుపతి, నేచర్ అరుణాచలం తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ల గౌరవవేతనం నిబంధనలు సడలించాలి

విశాలాంధ్ర-తిరువూరు: రాష్ట్ర ప్రభుత్వం పాస్టర్ల అందిస్తున్న గౌరవ వేతనం గౌరవవేతనం నిబంధనలు సరళతరం చేయాలని క్రిస్టియన్ సెల్ వ్యవస్థాపక అధ్యక్షుడు రెవరెండ్ పాస్టర్ డాక్టర్ ఫిలిప్ మాదాసు అన్నారు. స్థానిక మధిర రోడ్డులోని సంస్థ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ స్థాయి పాస్టర్ల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పాస్టర్లకు గౌరవ వేతనం విడుదల చేసినందుకు తిరువూరు యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపకులు మాదాసు ఫిలిప్స్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేద పాస్టర్లను ఆదుకుంటుందని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హత ఉండి గౌరవ వేతనం పొందని పాస్టర్లు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మధిర రోడ్డులో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రెయినేజీలు నిర్మించాలని, దేవసముద్రం చెరువు కట్టను సుందరీ కరించి, పట్టణ ప్రజల ఆహ్లాదం కోసం పార్క్ గా తీర్చిదిద్దాలని, బరియల్ గ్రౌండ్ అభివృద్ధిచేసి విద్యుత్, తాగునీటి వంటి సదుపాయాల కోసం తిరువూరు కే రక్షణ నిధికి విజ్ఞాపన పత్రం అందజేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో సంఘ కాపరులు పాస్టర్ కొమ్ము ప్రభుదాస్, కే డేవిడ్, వీ జోయల్, కే విజయ రావు, గోపాల్ పాల్గొన్నారు.

Change of Name

I, **Dannapaneni Srinivasa Rao** (Old Name), S/o. Nageswara Rao, R/o D.No. 3-17, Rayanapadu, Vijayawada Rural, NTR Dist.-521 241, A.P. I, have Changed my Name to **SRINIVASA RAO DHANNAPANENI** (New Name). Here after My Name is Known as **SRINIVASA RAO DHANNAPANENI**.

వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కూచిపూడి లో ఈనెల 14, 15 తారీకులలో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మురాల రాజేష్ పిలుపునిచ్చారు. పెదపూడి గ్రామంలోని శాంతి కాంప్లెక్స్ లో గురువారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ 14వ తారీఖున పెదపూడి లోని పాదయాత్ర దగ్గర గల వంతెన దగ్గర నుంచి భారీ ప్రదర్శన, అనంతరం శాంతి కాంప్లెక్స్ లో బహిరంగ సభ నిర్వహిస్తామని ఈ కార్యక్రమాలకి వేలాదిమంది తరలి రావాలని కోరారు. జిల్లా అధ్యక్షులు యద్దనపూడి మధు అధ్యక్షతన జరిగే ఈ బహిరంగ సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దగాని సంగీతరావు, సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు వై నరసింహారావు, సంఘ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రఘు, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు , ఆహ్వాన సంఘ అధ్యక్షులు పాగోలు రమేష్ బాబుపాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తీర్మానాలు చేయనున్నామన్నారు. ఉపాధి హామీ పథకం సంవత్సరంలో 200 రోజులకి పెంచాలని, వేతనాన్ని 600 రూపాయలుగా చేయాలని, జగనన్న కాలనీలలో మౌలిక వనరులు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం పక్కా గృహానికి అందిస్తున్న రూ.1.80 లక్షలను రూ.6 లక్షలకు పెంపొందింప చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకాన్ని అడిగిన కూలీలకు రెండు వారాల్లో పనులు చూపించాలని డిమాండ్ చేశారు . పేద వ్యవసాయ కార్మికులకు కోనేరు రంగారావు సిఫార్స్.మేరకు ఒక్కొక్క రికి మూడేసి ఎకరాల చొప్పున భూములు పంపిణీ చేయాలని సూచించారు. ఈ మహాసభలలో వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై తీర్మానాలు చేయనున్నట్లు వివరించారు. అదేవిధంగా వ్యవసాయ కార్మికుల స్థితిగతులు మెరుగుపడటం కోసం అనుసరించాల్సిన విధానాలపై తీర్మానం చేయుచున్నట్లు చెప్పారు జిల్లాలోని 25 మండలాల నుంచి 200 మందికి పైగా ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరుకానున్నారని వెల్లడించారు. విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు యద్దనపూడి మధు, కోశాధికారి శీలం నారాయణరావు, ఆహ్వాన సంఘసభ్యులు శ్యాంసన్ పాల్గొన్నారు.

కార్మిక సంఘాల ఐక్యతతోనే మోడీ సర్కార్‌కు చరమగీతం

సిఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గఫూర్

విశాలాంధ్ర-గుడివాడ : దేశం కోసం సంపద సృష్టించిన కార్మికులను విస్మరించిన ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేవని, కార్మిక సంఘాల ఐక్యతతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలకు బుద్ధి చెప్పాలని సిఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. గఫూర్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యలయం వద్ద రాష్ట్ర బిల్డింగ్& అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ 7వ రాష్ట్ర మహాసభను ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వి. ఉమామహేశ్వరరావు అధ్యక్షతన బహిరంగ సభను నిర్వహించారు. తోలుత కార్మికుల భారీ ప్రదర్శనతో గుడివాడ యర్రజెండాలతో మరో మోగింది. ఈ సందర్భంగా సిఐటీయు ప్రధాన కార్యదర్శి గఫూర్ మాట్లాడుతూ కార్మిక సంఘల సంక్షేమ బోర్డు డబ్బు 1250కోట్లు రాష్ట్ర ప్రభుత్వ దారిమళ్ళించదన్నారు. తమ డబ్బును బోర్డుకు జమ చేయాలని అడిగినందుకు అక్రమ అరెస్టులకు జగన్ ప్రభుత్వం తేర తీసిందన్నారు. 1926లోనే కార్మిక సంఘలు బ్రిటీష్ ప్రభుత్వని ఎదిరించి చట్టాలు తీసుకు రావడం జరిగిందన్నారు. నేడు కేంద్రంలో మోడీ సర్కార్ కార్మికుల ఎన్నో పోరాటల ద్వార సాధించుకున్న చట్టాలను 4 కోడ్‌ల విభజించి కార్మికుల హక్కులు కలరాసుందన్నారు. రాష్ట్రంలో ఉన్న అసంఘీటిత కార్మికులు ఓకే కుటమిగా ఏర్పడి కార్మిక చట్టాలను కాపాడుకోవలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి చిన్న విషయానికి పోలీసులను అడ్డు పెట్టుకుని కార్మికులను ఆక్రమం అరెస్టులు చేస్తుందన్నారు. దేశంలో తినే వస్తువు దగ్గర నుండి ప్రతి వస్తువుకు జియస్‌టి ద్వార పన్నులు వస్తులు చేస్తుందన్నారు. కార్మిక, కార్షకుల రక్తంతో సంపదిచిన డబ్బును ప్రవేట్ వక్తులకు అప్పగించి దేశ సంపదను దొచుకుంటుందన్నారు. మన దేశంలో రైతులు చేసిన పోరాటాలను గుర్తు చేసుకుని కార్మికులు ఐక్యం కావలన్నారు. కార్మికలకు కనీస వేతనం అందజేయాలని, కట్రాక్టు కార్మికులను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు అనుసరిస్తున్న విధనాలను గమనించి మోడీ, జగన్ సర్కార్‌లకు చర్మమగీతం పాడలని పిలుపు నిచ్చారు. ఈ సభలో కేరళ బిటిసి సంక్షమ బోర్డు చైర్మన్, అఖిల భరత ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వి.శశికుమార్, అల్ ఇండియా సిఐటియు కార్యదర్శి ఎం.సాయిబాబు, రాష్ట్ర నాయకులు పిల్లి నరసింహరావు, జిల్లా నాయకులు సనకా సుబ్బారావు, చౌటపల్లి రవి, కెవి గోపాలరావు, తమ్మిశెట్టి లక్ష్మణరావు, రాజనాల రాజేష్ మురాల కోటమ్మ, కొండ, నాగమల్లేశ్వరరావు, అర్‌సిపి రెడ్డి, మండలి సత్యనారయణ, జె.జేమ్స్ తదితరుల పాల్గొన్నారు.

ఉల్లాసంగా... ఉత్సాహంగా.... శ్రీమతి అమరావతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : తేజస్ ఎలైట్ ఆధ్వర్యంలో శ్రీమతి అమరావతి గత 6 సీజన్లు దిగ్విజయంగా పూర్తి చేసుకుని 7వ సీజ స్లోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా ఏఈవో ప్రదీప్ చౌదరి మాట్లాడుతూ శ్రీమతి అమరావతి 7వ సీజన్ ఆడిషన్స్ దిగ్విజయంగా పూర్తిచేసుకున్న నేటి కార్యక్రమంలో సుమారుగా 45 మంది మహిళలు పాల్గొనటం జరిగింది. అందులో మెరుగైనటువంటి ప్రతిభ కనబరిచిన 30 మంది మహిళలను ఫైనల్స్ కు సెలక్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రజని, మారం రోజారాణి న్యా యనిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రత్యేక ఆకర్షణగా బిగ్బాస్ 6 ఫేమ్ షానీ సాల్మన్, బాలీవు డ్ హీరోయిన్ భవ్యశ్రీ పాల్గొన్నారు. నోవాటెల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్ఎల్వి గ్రూప్ టైటిల్ సా స్సర్గా వ్యవహరించారు. నవంబర్ 20 శ్రీమతి అమరావతి సీజన్ 7 ఫైనల్స్ నోవాటెల్ లోనే నిర్వహిస్తు న్నామని ఈ కార్యక్రమానికి టాలీవుడ్ హీరోయిన్ కాన్ను జెర్మలాని, బాలీవుడ్ హీరోయిన్స్ మోబానిన ఈ ర్కార్, అలీవియా ముఖర్జీ, జబర్దస్త్ టీమ్, సింగర్స్ విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీజన్ ఒన్ విన్నర్ మైత్రి దాస్, సీజన్ త్రీ మంజుల, సీజన్ 4 మల్లికా, సీజన్ 6 చంద్రికా విన్నర్స్ తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ వర్సిటీ టిటి చాంపియన్‌సిప్‌కు వైఎస్సార్ వర్సిటీ జట్టు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఈ నెల 14 నుంచి 16 వరకు బెంగుళూరులో జరిగే సౌత్‌జోన్ టేబుల్‌టెన్నిస్ చాంపియన్‌షిప్‌కు డాక్టర్ వైఎస్సార్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెసెస్ మహిళల జట్టును యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఈ.త్రిమూర్తి ప్రకటించారు. ఎంపికయిన జట్టుకు కోచ్ కమ్ మేనేజర్‌గా ఎస్.నల్లయ్య (ఫిజికల్ డైరక్టర్, సెయింట్ జోసఫ్ డెంటల్ కాలేజ్, ఏలూరు) వ్యవహరిస్తారన్నారు.

జట్టు : బివిఎల్.పద్మావతి (డాక్టర్ ఎన్ఆర్ఎస్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ కళాశాల, విజయవాడ), బి.జ్యోతిక (డాక్టర్ పిన్నమనేని సిద్దార్ధా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెసెస్), ఎస్.చరిష్మారెడ్డి (డాక్టర్ ఎస్ అండ్ ఎస్ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెసెస్), ఎమ్.మాధురి (కాటూరి మెడికల్ కాలేజ్, గుంటూరు), వి.వెంకట ప్రవళ్ళిక (జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్, రాజమండ్రి)

పాస్టర్ జీవానందకు రావి పరామర్శ

విశాలాంధ్ర-గుడివాడ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణిచిన పాస్టర్ జీవానందం కుమారుడు ఇంటేటి నాతన్‌బాబు, మనవడు మద్దుల జీవన్‌కుమార్‌ల కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మేల్యే రావి వెంకటేశ్వరరావు పర్మామరించారు. గురువారం స్థానిక చౌదరిపేటలోని పాస్టర్ ఇంటేటి జీవానందం కుటుంబ సభ్యులను గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మేల్యే రావి వెంకటేశ్వరరావు పరామర్శిచి మీ కుటుంబానికి ఎట్టువంటి సహయం కవాలన్న తను సంప్రదిచాలన్నారు. అయన వెంట టిడిపి నాయకులు కంచర్ల సుధాకార్, కర్రే వెంకటగిరి, ముళ్ళపూడి రమేష్‌చౌదరి, మెండు జోజిబాబు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీలో సైన్స్‌డే

విశాలాంధ్ర-బంటుమిల్లి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ జగన్ మోహన్ రావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు అకౌంటింగ్ యొక్క ఔనత్యం గురించి విద్యార్థులకు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా వచ్చిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఈ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఘనక శాస్త్రం యొక్క సంక్షిప్తంపై వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి దేవ జయరాజ్, ఆర్ హిమాలిని దేవి, వి జోస్న, ఎం రామారావు, డాక్టర్ ఆనంద్ కుమార్, బెనర్జీ, జహీదా బేగం, సుజాత, ప్రసాద్ బాబు, నాగరత్నంతోపాటు విద్యార్ది విద్యార్థులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పోటీలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఈనెల 14వ తేదిన బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివిసీమ లలిత కళాసమితి మరియు దివిసీమ బాల నందన సంఘాల సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయిలోని విద్యార్థులకు ప్రతిభా సాటల సోటీలు నిర్వహిస్తున్నట్లు దివిసీమ లలిత కళాసమితి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 13వ తేది ఆదివారం ఉదయం గాంధీ క్షేత్రంలో విద్యార్థులకు నాకు నచ్చిన అంశంపై వకృత పోటీలు నెహ్రూ జీవిత చరిత్ర, వ్యాసరచనా పోటీలు మా గ్రామంలో నాకు నచ్చిన చిత్రంపై చిత్రలేఖనం పోటీలున్నాయి. 14వ తేది సోమవారం దేశభక్తి గేయాలు పోటీలు నిర్వహించిన అనంతరం గేలుపొందిన వారికి బహుమతులు ప్రధానోత్సవం జరుగుతుందన్నారు. ఆశక్తి కల విద్యార్థులు 9949417719 కానీ 9441149608 నెంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

ఆకస్మిక గుండెపోటు, పక్షవాతంకు చక్కటి పరిష్కారం

టెలి మెడిసిన్ సొసైటీ జాతీయ సదస్సులో డాక్టర్ పోతినేని రమేష్‌బాబు

విశాలాంధ్ర-విజయవాడ (ఎడ్యుకేషన్) : టెలిమెడిసిన్ సొసైటీ ఆఫ్ ఇండియా, కేరళ చాప్టర్ ఆధ్వర్యంలో 3 రోజులపాటు జరిగే టెలిమెడికాన్ 2022, జాతీయ సదస్సు నవంబర్ 10వ తేదీ నుంచి కేరళ రాష్ట్రం, కొచ్చి నగరంలో అమృత హాస్పిటల్ నందు ప్రారంభమైంది. డిజిటల్ హెల్త్ మరియు టెలిమెడిసిన్ ద్వారా ఆరోగ్య రంగాన్ని సుస్థిరంగా బలోపేతం చేయటం కోసం ఉద్దేశించిన ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెలిమెడిసిన్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ పోతినేని రమేష్ బాబు పాల్గొని జాతీయ ప్రతినిధుల నుద్దేశించి టెలి మెడిసిన్ రంగంలో తమ అనుభవాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియ చేశారు. 2 దశాబ్దాల నుండి ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగ భాగస్వామ్యంతో టెలి మెడిసిన్ వైద్యంలో రమేష్ హాస్పిటల్స్ సాధించిన విజయాలను, పేదలకు, అల్పాదాయ వర్గాలకు అందిస్తున్న ఉచిత సేవలను వివరించారు. 1998 లో పేజర్ ద్వారా ప్రస్థానం ప్రారంభించామని, ఫాక్స్, రియల్ టైమ్ ట్రాన్స్‌పోర్ట్ ఇ.సి.జి., ఫైబర్ టు ది హోమ్, ఇ-అంబులెన్స్ మరియు 2022 లో టెలి ఐసియు (క్లౌడ్ డాక్స్ రమేష్) వరకు గ్రామీణ మరియు పట్టణ ప్రాంత ప్రజలకు తాము అందిస్తున్న టెలి మెడిసిన్ వైద్యసేవలను వివరించారు. అదే క్రమంలో భాగంగా గత 6 నెలలుగా విజయవాడ,గుంటూరు మరియు ఒంగోలు నందు ఇంటెన్సివ్ కేర్ యూనిట్లలో టెలి ఐసియు కాన్సెప్ట్‌ను ప్రారంభించామని దీని ద్వారా సెంట్రల్ కమాండ్ స్టేషన్ ను ఇంటెన్సివ్ కేర్ యూనిట్లకు అనుసంధానం చేసి రోగి ఆసుపత్రి లో చేరిన దగ్గర నుంచి డిశ్చార్జ్ అయ్యే వరకు క్రిటికల్ కేర్ మరియు మల్టీ స్పెషాలిటీ వైద్య నిపుణులు నిరంతరం వాచ్ చేస్తూ రోగి యొక్క సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించడం ద్వారా వైద్యులను అప్రమత్తం చేస్తూ రోగుల ప్రాణాలను కాపాడే విషయంలో అత్యంత జాగురూకతతో ఉండటం వలన ప్రత్యక్షంగా ఫలితాలు కనపడుతున్నాయని డాక్టర్. రమేష్ బాబు తెలియ చేశారు. పండుగలు, వారాంతాల్లో, రాత్రి వేళల్లో మరణాలు ప్రపంచ వ్యాప్తంగా అధికంగా ఉంటున్నాయని అదేవిధంగా ఇంటెన్సివ్ కేర్ విభాగంలో క్రిటికల్ కేర్ వైద్య నిపుణుల కొరతతో నివారింపదగిన మరణాలు కూడా సంభవిస్తున్నాయని వీటిని అధిగమించడానికి టెలి ఐ.సి.యూ విధానాన్ని పరిష్కారంగా చూడవచ్చని డాక్టర్ రమేష్ బాబు తెలియచేసారు. రాబోయే 5జి టెక్నాలజీ ద్వారా అత్యవసర పరిస్థితులలో రోగులు, డాక్టర్లను తమ మొబైల్ ఫోన్ నుండే సంప్రదించవచ్చని, ఈ మధ్యకాలంలో ఆధునీకరించబడిన ధరించతగిన వైద్య పరికరాల ద్వారా రోగులు వారి యొక్క ఆరోగ్య స్థితి,గతులను తెలుసుకోవటం ద్వారా ప్రాణహాని నుంచి బయటపడవచ్చన్నారు.

నేడు హంస అవార్డు గ్రహీత సూర్య భగవంతరావు విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-ఘంటసాల: డప్పు వాయిద్యానికి సభా గౌరవం కల్పించి, శాస్త్రీయ సంగీతంలో సప్త తాళాలతో పలికే జతులన్నిటిని డప్పు మీద పలికించి ప్రకంపనలు సృష్టించిన తెలుగు విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు కుంపటి సూర్య భగవంతరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సంకల్పంతో చిట్టూర్పు గ్రామంలో నేడు డప్పు కళాకారుడు సూర్యభగవంతర విగ్రహావిష్కరణ చేయనున్నారు. ఘంటసాల మండలం చిట్టూర్పు గ్రామంలో జన్మించిన భగవంతరావు 1975 లో హైదరాబాద్ లో జరిగిన ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలలో తొలి ప్రదర్శన ఇచ్చారు. అప్పటి నుండి దేశ విదేశాలలో ప్రదర్శనలిచ్చి తన ప్రతిభను చాటుకున్నారు. వీరి ప్రదర్శన చూసి, ఫ్రాన్స్ దేశానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు..భగవంతరావు దాదాపు 2000 మంది శిష్యులను తయారు చేశారు. అమెరికా నుండి వచ్చిన ఒక విద్యార్థికి మూడు నెలల్లో డప్పువాద్యంలో ప్రావీణ్యుడిని చేశారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం జానపద కళలలో భాగంగా ఎం.ఏ కోర్సు కింద డప్పు వాద్యం నేర్పుటకు భగవంతరావుని ఆచార్యులుగా నియమించింది. చదువుతో నిమిత్తం లేకుండా కళలో వారికి గల ప్రావీణ్యాన్ని గుర్తించి, ఆనాటి వైస్ ఛాన్సలర్ సి.నారాయణరెడ్డి భగవంతరావుకి ఆచార్య పదవిని ఇచ్చారు. దాదాపు 250 మంది విద్యార్థులకు విశ్వవిద్యాలయంలో డప్పు నేర్పించారు. వీరి ప్రతిభను గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'హంస' అవార్డు ప్రధానం చేసింది. కళాకారులకు పుట్టినిల్లు అయిన దివిసీమలో డప్పు వాద్యానికి అంతర్జాతీయ ఖ్యాతి సముపార్జించి పెట్టిన భగవంతరావు విగ్రహం నెలకొల్పటం అభినందనీయం అన్నారు.

పల్లెటూర్లు దేశానికి పట్టుకొమ్మలనే మాటలను సీఎం జగన్ అమలు చేస్తున్నారు : మంత్రి జోగి

విశాలాంధ్ర-పెడన : వాలంటీర్ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో ప్రజలు అందరూ సులభంగానే ప్రభుత్వ సేవలను పొందుతున్నారని తద్వారా గ్రామీణాభివృద్ధి సాధ్యం అవుతుందని మహాత్మా గాంధీజీ చెప్పినట్లు పల్లెటూర్లు దేశానికి పట్టుకొమ్మలు అనే మాటలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అక్షరాల అమలు చేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ విశ్లేషించారు. గురువారం ఉదయం ఆయన పెడన నియోజవర్గంలోని కొంకేపూడి,ఈదుమూడి, కట్లపల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంతో చురుగ్గా పాల్గొని ఏకబిగిన మూడు గ్రామాల్లో 400 ఇళ్లను సందర్శించారు. . ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ,. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి అధికారులే ప్రజల వద్దకు వెళ్లాలి అనే లక్ష్యంతో సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేయడంజరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా ప్రజలకుఅందించడంలోవాలంటీర్ల పాత్ర చాలా కీలకమైనదని అన్నారు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొన్న పెడన మార్కెట్ కమిటీ చైర్మన్ గరికిపాటి చారుమతి రామానాయుడు, ఎంపీపీ రాజులపాటి వాణి అచ్యుతరావు, సర్పంచ్ దావు భైరవ లింగం, మండల పార్టీ అధ్యక్షుడు కొండవీటి నాగబాబు, కార్యదర్శి పామర్తి సాంబశివరావు, బీసీ సెల్ అధ్యక్షుడు బెజవాడ నాగబాబు, పెడన 3 వ వార్డు కౌన్సిలర్ బళ్ళ. గంగయ్య,గూడూరు జడ్పిటిసి వేముల సురేష్, వైస్ ఎంపీపీ పరస రాజేష్, నడపూరు సర్పంచ్ సింగంశెట్టి రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ లోయ ఆంజనేయులు, ఎంపీటీసీ సభ్యుడు దావు శ్రీనివాసరావు, కోడూరు శ్రీనివాసరావు, యుగంధర్, శొంతి ప్రభుస్వామి, తమ్ము శ్రీనివాస్, పరస రాజేష్ స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

దివిసీమలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాజరాజేశ్వరీ సహిత రాజశేఖర్‌స్వామివారి దేవస్థానంలో ఆధ్యాత్మిక శోభ వేల్లివిరిసింది. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆలయ ఆవరణలో గురువారం దాతల సహకారంతో మహామృత్యుం జయ హెూమం రుద్ర హెుమం వేద పండితులు వేత మంత్రోర్చరణల నడుమ వైభవపేతంగా నిర్వహించారు. ఈ మృత్యుంజయ రుద్ర హెుమాలలో 24 మంది దంపతులు పాల్గోనగా ముందుగా విఘ్నేశ్వరుడి పూజ నిర్వహించారు. శాసనసభ్యుడు సింహాద్రి రమేష్‌బాబు కెప్టెన్ లక్ష్మీ దంపతులు పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గోన్నారు. ఆలయానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి హెూమ కార్యక్రమాన్ని తిలకించి తీర్థ అన్నప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం స్వామివారి శాంతి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించగా వేద మంత్రోర్చరణల నడుమ స్వామివారి శాంతి కళ్యాణాన్ని భక్తులు తిలకించారు. ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ సింహాద్రి రామనాధంబాబు, ఆలయ కార్యనిర్వాణాధికారి పి సీతారామయ్య ధర్మ కర్త మండి సభ్యులు మహామృత్యుంజయ హుమం, రుద్ర హుమం స్వామివారి శాంతి కళ్యాణ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని కళ్ళు మిరమిట్లు గొల్పిపే విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా దివిసీమలో ఆధ్యాత్మికశోభ వెల్లువిరిసింది.

ఎస్సీలపై వైసీపీకి కపట ప్రేమ

విశాలాంధ్ర-అవనిగడ్డ : దివి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పదవికి దళితులు అర్హులు కాదా అని తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి కర్రా సుధాకర్ అన్నారు. సుధాకర్ గురువారం విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గంలో దివి మార్కెట్ యార్డ్ కమిటీ కాలపరిమితి ముగిసి 8 నెలలు గడిచినా నూతన కమిటీని ఏర్పాటు చేయ్యకపోవడం వైసిపి ప్రభుత్వం యొక్క పనితీరుకు నిదర్శనం అన్నారు. నా పార్టీకి ఉన్న సమాచారం ప్రకారం దివి మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పదవిని యస్‌సిలకు రిజర్వ్ చేశారు. ఆ పదవిని యస్‌సిలకు కట్టపెట్టడం శాసనసభ్యులకు ఇష్టం లేక జనరల్‌కు కేటాయించడం కోసం 8 నెలలుగా సింహాద్రి ప్రయత్నం చేస్తున్నారని ప్రతి పక్షంలో ఉన్నప్పుడు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పదవిని యస్‌సిలకు ఇంతవరకు ఇవ్వలేదని విమర్శించినా యంఎల్‌ఏ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పార్టీలో ఉన్న దళిత నాయుకుల అసమర్ధత, బానిసత్వం వలన ప్రశ్నించే వారు లేకుండా దళితుల ఓట్లతో అధికాం ఎక్కిన వైయస్‌ఆర్‌సిపి యంఎల్‌ఏలు దళితుల అభివృద్ధికి అడుగడుగునా అడ్డు పడుతున్నారని దానిలో భాగంగానే నియోజకవర్గంలో దివిమార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి యస్‌సిలకు దక్కకుండా చేయాలనే కుట్ర జరుగుతుందని అదికార పార్టీలో ఉన్న యస్‌సి నాయులు ఇప్పటి కైనా కళ్ళు తెరవాలన్నారు.

పౌష్టికాహార పంపిణీనే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-పెనమలూరు : బడుగు, బలహీన, దిగువ వర్గాలకు పౌష్టికాహార పంపిణీ చేయాలనే ధ్యేయంతో ప్రభుత్వం పనిచేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార సంస్థ గౌరవ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెనమలూరు, పోరంకి గ్రామాలలో ప్రజా పంపిణీ వ్యవస్థలోని చౌక ధర దుకాణాలను, ఎండియూ వాహనాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ, అంగన్‌వాడీ కేంద్రాలలో, పాఠశాలల్లో విద్యార్థులకు ఆహార సరఫరా, పంపిణీ ఆహార పదార్ధాల నాణ్యత వంటి వాటిని గౌరవ చైర్మన్ చిత్తా విజయ్‌ప్రతాప్‌రెడ్డి, గౌరవ మెంబర్ జక్కంపూడి.కృష్ణకిరణ్, డిప్యూటీ డైరెక్టర్ పి సురేష్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా గౌరవ చైర్మన్ మాట్లాడుతూ ఏపి ప్రభుత్వం ఎంతో నిబద్ధతతో ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వహిస్తుందన్నారు. నాణ్యమైన బియ్యాన్ని ప్రజలకు పంపిణీ చేస్తుందని, అవగాహన లేని ప్రజలు ఆ బియ్యాన్ని తక్కువ రేటుకు బయట అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళారులు ఆ బియ్యాన్ని సన్నగా పట్టి కేజీ రూ 50 కు అమ్ముతుంటే ప్రజలు తిరిగి కొనుకుంటున్నారని ఆవేధన చెందారు. కొంత మంది రేషన్ దుకాణుదారులే బియ్యానికి రేటు కట్టి నగదును చెల్లిస్తున్నారని అటువంటి వారి పై చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. రేషన్ బియ్యాన్ని అమ్మినా కొన్నా చట్ట ప్రకారం శిక్షార్హులని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు, అంగన్‌వాడీల ద్వారా చిన్నారులకు, గర్భిణిలకు, బాలింతలకు పోషక విలువలు కల్గిన పౌష్టికాహారాన్ని అందిచే ధ్యేయంతో ఆహారాన్ని, ఆహార పదార్ధాలను అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు. ఆహార పదార్ధాల నాణ్యత పై, సరఫరా పై ఫిర్యాదు చేయదలచుకున్న వారు రాష్ట్ర ఆహార పంపిణీ వ్యవస్థ వాట్సప్ నెంబర్ 9490551117 కు పంపవచ్చని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ అన్ని రకాల పోషకాలను ప్రతి ఒక్కరికి అందించాలనే ధ్యేయం ప్రజలందరిదని, ప్రతి ఒక్కరూ అవకతవకలను నివారించడంలో ముందుండాలని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో పర్యటించిన అధికార బృందం ఆహార పదార్ధాల నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌వో పార్వతి, బిసి వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్, తహశీల్దార్ జి భద్రూ ఇతర అధికారులు పాల్గొన్నారు.